
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప
జిల్లా వార్తలు
5
శుక్రవారం 19 జనవరి 2024





పోట్లదుర్తిలో ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేత సీఎం సురేశ్‌నాయుడు తదితరులు

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు ఘన నివాళి అర్పించారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు.

బెదిరింపులకు భయపడం

● హెచ్చరించిన అంగన్వాడీలు



జమ్మలమడుగు ఐసీడీఎస్ కార్యాలయం వద్ద బారులుతీరిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు

ప్రభుత్వం ఎంతగా బెదిరింపులకు పాల్పడినా భయపడమని అంగన్వాడీలు హెచ్చరించారు. వీరి సమ్మె 38వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగాయి. ప్రభుత్వం ఇచ్చిన నోటీసులకు సంజాయిషీ పత్రాలతో జమ్మలమడుగు ఐసీడీఎస్ కార్యాలయం వద్ద బారులు తీరారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేదాకా సమ్మెలోనే ఉంటామని వారు తెలిపారు. పోరుమామిళ్లలోనూ నోటీసులకు సంజాయిషీ పత్రాలు అందజేశారు. కడప, బద్వేలు, ప్రొద్దుటూరు, మైదుకూరు, చాపాడులో ఆందోళనలు కొనసాగాయి.

బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న పుత్తా, తదితరులు



కడపపై చంద్రబాబు గురి

- మెజార్టీ స్థానాలు గెలుచుకునేలా ప్లాన్
- నేడు కమలాపురంలో 'రా.. కదలిరా..' బహిరంగ సభ
- హాజరుకానున్న చంద్రబాబు నాయుడు
- లక్ష మంది జన సమీకరణ
- ఏర్పాట్లు పూర్తి

వివరాలు.. 7లో

పేదల ఇళ్లకు ప్రభుత్వ సాయం

● కలెక్టర్

కడప(కలెక్టరేట్), జనవరి 18: పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వడ్డీ రాయితీతో లక్షలాది మంది పేదలకు ఆర్థిక వెసలుబాటు కలుగుతోందని కలెక్టర్ విజయరామరాజు తెలిపారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి సీఎం గృహ రుణ లబ్ధిదారులకు తొలి దఫా వడ్డీ రీయింబర్సుమెంట్ మొత్తాన్ని బటన్ నొక్కి వారి బ్యాంకు ఖాతాల్లో జమచేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్‌తో పాటు బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ, రాష్ట్ర హజ్‌కమిటీ ఛైర్మన్ గౌస్ లాజం, రాష్ట్ర ఉద్యాన సలహాదారు శివ ప్రసాద్ రెడ్డి, జేసీ గణేశ్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరయ్యారు. సీఎం కార్యక్రమం ముగిసిన తరువాత జిల్లాలోని 33,046 మంది ఎస్‌హెచ్‌జీ హౌసింగ్ లబ్ధిదారులకు మంజూరైన రూ.3.33 కోట్ల మొదటి దశ రాయితీని మెగా చెక్కు రూపంలో అతిథులతో కలసి కలెక్టర్ అందజేశారు.

వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌ను సొంత జిల్లాలోనే దెబ్బకొట్టాలని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పది అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలను వైసీపీ దక్కించుకుంది. అనంతరం నాలుగున్నరేళ్ల పాలనలో టీడీపీ అధినేత సహా పలువురు ప్రతిపక్ష నేతలతో పాటు ప్రశ్నించిన ప్రతి ఒక్కరినీ జగన్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసింది. జిల్లా వాసులు సైతం జగన్‌పాలనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ సారి మెజార్టీ స్థానాలను గెలుచుకునేందుకు చంద్రబాబు కడప జిల్లాపై ప్రత్యేక గురిపెట్టినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా నేడు కమలాపురంలో రా.. కదలిరా బహిరంగ సభ నిర్వహించనున్నారు. సీఎం జగన్‌కు ఆయన సొంత గడ్డపై నుంచే చంద్రబాబు నాయుడు ఎన్నికల సవాల్ విసరనున్నారు.

కడపపై చంద్రబాబు గురి





- మెజార్టీ స్థానాలు గెలుచుకునేలా ప్లాన్
- నేడు కమలాపురంలో 'రా.. కదలిరా..' బహిరంగ సభ
- హాజరుకానున్న చంద్రబాబు నాయుడు
- లక్ష మంది జన సమీకరణ
- ఏర్పాట్లు పూర్తి

(కడప-ఆంధ్రజ్యోతి): విభజిత ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్న సమయంలో పులివెందులకు సాగునీరు ఇచ్చారు. రాయలసీమలో బాబు హయాంలోనే ప్రాజెక్టుల పని శరవేగంగా సాగింది. జగన్ సీఎం అయిన తరువాత సాగునీటి ప్రాజెక్టులు చతికిలపడ్డాయి. దీంతోపాటు అభివృద్ధి లేకపోవడం, పన్నుల బాదుడు కారణంగా ఇతర ప్రాంతాల్లో ఎలాగైతే వ్యతిరేకత ఉందో సొంత జిల్లాలోనూ జగన్ పార్టీపై వ్యతిరేకత ఉందంటారు. ఈ నేపథ్యంలో జిల్లా టీడీపీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేసేందుకు కేడరులో ఊపు తెచ్చేందుకు శుక్రవారం కమలాపురంలోని సీఎస్ఐ గ్రౌండ్‌లో రా..కదలిరా పేరిట బహిరంగసభ నిర్వహిస్తున్నారు.

గత ఏడాది జిల్లాలో లోకేశ్ యువగళం పాదయాత్ర, బహిరంగసభలు.. చంద్రబాబు పులివెందుల సభ సూపర్ సక్సెస్ అయ్యాయి. వాటన్నింటిని తలదన్నేలా ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే కేడరులో కసి రగిలించి ఎన్నికల యుద్ధానికి సమాయత్తం చేస్తున్నారు. సీఎం సొంత జిల్లాలో జరిగే సభను టీడీపీ నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇక్కడ భారీ జన సమీకరణతో బహిరంగసభ నిర్వహించి సొంత గడ్డలోనే జగన్‌కు సవాల్ విసరనున్నారు. ఇక సీఎం గడ్డపై జరిగే చంద్రబాబు సభకోసం రాష్ట్రంలో మిగతా జిల్లాలు ఆసక్తిగా చూస్తుంటారు. అందుకే జన సమీకరణ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. నియోజకవర్గాలకు పరిశీలకులను పంపించి జనసమీకరణకు ప్లాన్ చేశారు. లక్ష మందిని సభకు తీసుకురావాలని టీడీపీ భావిస్తోంది.

చంద్రబాబు ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి

స్కిల్ డెవలప్‌మెంటు కేసులో జైలుకెళ్లిన తరువాత తొలిసారి చంద్రబాబు నాయుడు కడప జిల్లా పర్యటనకు వస్తున్నారు. చంద్రబాబు ఏం మాట్లాడతారా అని సర్వత్రా ఆసక్తి నెలకొంది. యువగళం పాదయాత్రలో లోకేశ్ ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల అవినీతి చిట్టా విప్పి వారికి నిక్‌నేమ్ పెడుతూ వచ్చారు. ఎమ్మెల్యేల అవినీతిని పూసగుచ్చినట్లు వివరించడంతో జనానికి బాగా కనెక్ట్ అయింది. ఇప్పుడు చంద్రబాబు బహిరంగ సభకు హాజరవుతున్నారు. నేటి బహిరంగసభలో ఏ ఎమ్మెల్యేల అవినీతి బయటపెడతారో, వారికి ఎలాంటి పేరు పెడతారోనని జనాల్లో ఆసక్తి నెలకొంది. కేడరులో జోష్ నింపడంతో పాటు వైసీపీ అక్రమాలను జనాలకు చంద్రబాబునాయుడు వివరించనున్నారు.

చంద్రబాబు పర్యటన ఇలా

చంద్రబాబునాయుడు బహిరంగసభ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభం కానుంది. చంద్రబాబు ప్రత్యేక హెలిక్యాప్టరులో వేదిక వద్దకు వస్తారు. హెలిక్యాప్టరు కావడంతో 4.45లోపు బహిరంగసభ పూర్తి చేయాలని టీడీపీ భావిస్తోంది. కార్యక్రమానికి టీడీపీతో పాటు జనసేన నాయకులు హాజరుకానున్నారు.

ఏర్పాట్లు పూర్తి

బహిరంగసభకు వచ్చే జనాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సభ వేదికతో పాటు హాజరయ్యే వారి కోసం కుర్చీలు, బారికేడ్లు, ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేశారు. చంద్రబాబు హెలిక్యాప్టరులో వస్తుండటంతో ప్రత్యేకంగా హెలిప్యాడ్ సిద్ధం చేశారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కమలాపురం ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, జమ్మలమడుగు ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి, బహిరంగ సభ పరిశీలకులుగా వచ్చిన కర్నూలు జిల్లాకు చెందిన ఏరాసు ప్రతాప్‌రెడ్డి తదితరులు గురువారం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు.



ముస్తాబవుతున్న సభావేదిక



కమలాపురంలో సీఎస్ఐ చర్చి మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లు



ముఖ్య నాయకుల కోసం సిద్ధమైన కుర్చీలు

రాష్ట్రంలో రావణ పాలనకు తెరదించాలి

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి




దేవునికడపలో మీడియాతో మాట్లాడుతున్న ఆదినారాయణరెడ్డి

కడప (మారుతీనగర్), జనవరి 18: రాష్ట్రంలో రావణపాలనలా సాగుతున్న జగన్‌రెడ్డి పారిపాలనకు ప్రజలు తెరదించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. అయోధ్యలో శ్రీరామచంద్రమూర్తి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి సారథ్యంలో గురువారం జిల్లాలోని ప్రముఖ దేవాలయాలకు పట్టు వస్త్రాలు, కాషాయ జెండాల పంపిణీ చేపట్టారు. అందులో భాగంగా తొలుత దేవునికడపలోని లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయం వెలుపల ఆదినారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. అయోధ్యలో ఈనెల 22వ తేదీన అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగనున్న శ్రీరాముల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని కొంతమంది రాజకీయ నాయకులు పనిగట్టుకుని రాజకీయరంగు పులమడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. జగన్‌రెడ్డి పాలనలో పేద ప్రజలు పన్నులు కట్టలేక అల్లాడిపోతున్నారన్నారు. లా అండ్ ఆర్డర్ గతి తప్పిందన్నారు. రైతులు, చేనేతన్నలు, మత్స్యకార్మికుల బతుకులు ఆగమ్యగోచరంగా మారాయన్నారు. రాష్ట్రంలోని పేదల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించి 25 లక్షల ఇళ్లు మంజూరు చేసినా ఇంతవరకూ రెండున్నర లక్షల ఇళ్లు కూడా నిర్మించలేక చతికిల పడ్డాడని ఎద్దేవా చేశారు. పైపెచ్చు ఆ ఇళ్లకు జగనన్న కాలనీలంటూ పేరుపెట్టుకొని భూములను కబ్జా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నాడని ఆరోపించారు.

ఆయనే సారాయి అమ్ముతాడు... ఇసుక అమ్ముతాడు.. ఉద్యోగులకు జీతభత్యాలివ్వడు, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడు. కాంట్రాక్టర్లకు బిల్లులివ్వడు... మతసామరస్యాన్ని కాపాడడు... ఎర్రచందనాన్ని కూడా వదలిపెట్టకుండా అమ్ముతున్నారని ఆరోపించారు. ఆ పద్మనాభ స్వామికి ఒక నేలమాళిగవుంటే మన జగన్‌రెడ్డి స్వామికి ఎన్ని ఉన్నాయో తెలియడం లేదన్నారు. జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్నా కరువు లేదనే విధంగా జగన్‌రెడ్డి పాలన సాగుతున్న తీరు దారుణమన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం హీరో నరేంద్రమోదీ పలు పథకాలను ప్రవేశ పెడుతున్నప్పటికీ అవి ప్రజలకు చేరనీయకుండా విలన్ లాగా జగన్‌రెడ్డి అడ్డుపడుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రంలో రామ రాజ్యం కావాలనేదే నరేంద్రమోదీ ధ్యేయమన్నారు. అయోధ్యలో ఈనెల 22న శ్రీరామచంద్రమూర్తి విగ్రహ ప్రతిష్ఠ జరుగనున్న దృష్ట్యా రాష్ట్రంలోని పాఠశాలలకు ఆ రోజు సెలవు ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు సుబ్బారెడ్డి, మునగా సతీశ్‌కుమార్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి పవన్‌కుమార్, బొమ్మన విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.5,19,450 నగదు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

పోరుమామిళ్ల, జనవరి 18 : పోరుమామిళ్ల సమీపంలోని మల్లకతవ చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలో భాగంగా ఎలాంటి బిల్లులు లేకండా నగదు తీసుకెళుతున్న పొద్దుటూరుకు చెందిన కొండయ్య అనే బట్టల వ్యాపారి నుంచి రూ.2,69,450, అలాగే వనిపెంటకు చెందిన పెద్ద మస్తాన్ నుంచి రూ.2.50 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. గురువారం చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేస్తుండగా వారిద్దరి వద్ద రశీదులు లేకండా నగదు ఉండడంతో స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంటుకు పంపామన్నారు.



ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కడపలో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, టీడీపీ నాయకులు హరిప్రసాద్, అమీర్‌బాబు, లక్ష్మిరెడ్డి, ఉమాదేవి, దుర్గాప్రసాద్ తదితరులు

కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించండి

కడప జిల్లా లెప్రసీ అధికారిణి డాక్టర్ శైలజ

రామాపురం, జనవరి 18: కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించాలని కడప జిల్లా లెప్రసీ అధికారిణి డాక్టర్ శైలజ తెలిపారు. రామాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్ఠు వ్యాధిగ్రస్తులు ఎంతమంది ఉన్నారో గ్రామాల్లో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి గుర్తించాలన్నారు.

మండల వ్యాప్తంగా ఎంతమంది వ్యాధిగ్రస్తులున్నారో స్థానిక వైద్యాధికారులు వినోద్‌కుమార్, దివ్యశ్రీని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్ఠువ్యాధి కలిగిన వారికి మందులు సక్రమంగా సరఫరా చేయాలన్నారు. ఈరోజు 20 మంది అనుమానితులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పిలిపించి వైద్య పరీక్షలు చేయగా రెండు కేసులు బయటపడినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు వినోద్‌కుమార్, దివ్యశ్రీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శ్రీనివాస కల్యాణం

ముగిసిన సురభి నాటకోత్సవాలు



శ్రీనివాసకల్యాణం నాటకంలోని ఓ సన్నివేశం

పులివెందుల, జనవరి 18: సురభి కళాకారులు ప్రదర్శించిన శ్రీనివాసకల్యాణం నాటకం సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. పులివెందుల గరండాల్ రివర్ ఫ్రంట్‌లో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సురభి నాటకోత్సవాలు గురువారం ముగిశాయి. 13వ తేదీ నుంచి ప్రతిరోజూ వరుసగా.. భక్తప్రహ్లాద, పాతాళభైరవి, బాలనాగమ్మ, శ్రీనివాసకల్యాణం తదితర నాటకాలు ప్రదర్శించారు. తమ మేకప్, లైటింగ్, బ్యాక్‌గ్రౌండ్ సెట్టింగ్స్‌తో పాటు కళాకారుల ప్రతిభకు ఇక్కడి ప్రజలు ఆశ్చర్యపోయారు. సురభి నాటక రంగ ఖ్యాతిని చాటి చెప్పేలా ప్రదర్శనలు సాగుతుండడంతో ఆద్యంతం చూసి ఆనందించారు. గురువారంతో సురభి నాటకోత్సవాలు ముగిశాయి.

సీమ అభివృద్ధిని విస్మరించిన పాలక, ప్రతిపక్షాలు



మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ ఆంజనేయులు

బద్వేలు, జనవరి 18 : పాలకుల నిర్లక్ష్యం కారణంగా సీమ అభివృద్ధిలో వెనుకబడి పోయిందని గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక రాష్ట్ర కన్వీనర్ ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం స్థానిక శ్రీనివాస కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమకు రావాలసిన ప్రత్యేక ప్యాకేజీ నీళ్లు, నిధులు, నియామకాలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఉక్కు పరిశ్రమకై ప్రజాసంఘాలను కలుపుకుని బలమైన ఉద్యమాన్ని నిర్మించే దిశగా గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక పనిచేస్తుందన్నారు. గ్రేటర్ పరిధిలో ఉన్న 11 జిల్లాలకు కడప కేంద్ర బిందువుగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అంతకుముందు తనను గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక రాష్ట్ర కన్వీనర్‌గా, కోకన్వీనర్‌గా ఓబయ్య, నియోజకవర్గ అధ్యక్షుడిగా చంద్రశేఖర్, కార్యదర్శిగా జకరయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, నారాయణ, ఈశ్వర్, కళ్యాణ్, రాజేష్, ఏరియా కార్యవర్గ సభ్యులు బాబు, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక బకాయిలు చెల్లించాలని

నేడు యూటీఎఫ్ నిరసన



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మిరాజా

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 18 : ఉద్యోగ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల చెల్లింపుల్లో అలసత్వాన్ని నిరసిస్తూ యూటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు తెలిపారు. గురువారం కడప నగరం యూటీఎఫ్ భవన్‌లో ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం అధికారంలోకి రాక ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయిలను సకాలంలో చెల్లిస్తామని హామీ ఇచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయినప్పటికీ వాటి చెల్లింపు చేయకుండా ఉద్యోగుల చెవిలో పువ్వులు పెట్టారని ఆరోపించారు. అందుకు నిరసనగా చెవిలో పువ్వులతో శుక్రవారం ఉదయం 10 గంటలకు కడప మహావీర్ సర్కిల్ నుంచి ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట నిరసన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు రవికుమార్, ఎజాజ్ అహ్మద్, ప్రభాకర్, జి.వెంకటసుబ్బయ్య, చంద్రశేఖర్, శివశంకర్, జావీద్ పాల్గొన్నారు.

మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

జిల్లా ఉద్యాన శాఖాధికారి రవిచంద్రబాబు



సమావేశంలో మాట్లాడుతున్న రవిచంద్రబాబు

సుండుపల్లె, జనవరి 18: మామిడి రైతులు పూత, పిందె దశల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్రబాబు తెలిపారు. సుండుపల్లెలో గురువారం ఉద్యాన శాఖ, నాబార్డు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మామిడిలో పూతరాని తోటల్లో మొగ్గలు ఉత్తేజపరిచి పూతరావడానికి, ఆడ పూల శాతం పెరగడానికి వినియోగించాల్సిన మందులను రైతులకు తెలియజేశారు. తెల్లపూత దశలో ఉన్నప్పుడు ఎటువంటి మందులు పిచికారీ చేయరాదని తెలిపారు. అనవసర మందులు పిచికారి చేస్తే మామిడిలో కాపు తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం సుండుపల్లె ప్రాంతంలో మామిడి తోటలు అధికంగా ఉన్నాయని, ప్రతి రైతు అధికారుల సలహాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌వో సురేశ్‌బాబు, ఆర్‌హెచ్‌జీబీహెచ్‌ఎస్‌ఎస్ జనరల్ సెక్రటరీ బీవీ రత్నం, ఆర్‌బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు

సుండుపల్లె విద్యార్థిని ఎంపిక



జాహ్నవిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

సుండుపల్లె, జనవరి 18: జాతీయ స్థాయి 45వ హ్యాండ్‌బాల్ పోటీలకు సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జాహ్నవి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయన్న తెలిపారు. ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు రాజంపేటలోని శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-19 హ్యాండ్‌బాల్ పోటీలలో 9వ తరగతి విద్యార్థిని జాహ్నవి ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పీడీ రాధారాణి, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు.

సంక్రాంతి ఆదాయంలో

జిల్లా ఫస్ట్ మైదుకూరు డిపో

మైదుకూరు, జనవరి 18: సంక్రాంతి పండుగల్లో ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చి జిల్లాలోనే అధిక ఆదాయం మైదుకూరు డిపో పొందిందని డిపో మేనేజరు శ్రీనివాసులరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిపోలో 52 సర్వీసులతో పాటు 6 ప్రత్యేక బస్సులు నడిపి 24,775 కిలోమీటర్లు తిప్పి 12.64 లక్షలు ఆదాయం కార్మికులు సమకూర్చి, 51.03గా ఈపీకే సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు కృషి చేసిన కార్మికులను అభినందించారు.

'వేతనాల పెంపు హామీ వద్దు.. జీఓ కావాలి'

కడప (నాగరాజుపేట), జనవరి 18 : వేతనాల పెంపు హామీ వద్దు అని జీఓ కావాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎం.పి.అంజనీదేవి డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారానికి 38వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంజనీదేవి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ నిన్న అంగన్వాడీలకు జూలైలో వేతనాలు పెంచుతామని, విధుల్లోకి రావాలని ప్రకటన చేశారన్నారు. అయితే మాకు హామీ వద్దని, జీఓ అమలు చేయాలన్నారు.

20న జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహించాలి

అంగన్వాడీలకు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా ఈనెల 20న రాస్తారోకోలు నిర్వహించాలని సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్.నాగసుబ్బారెడ్డి, బి.మనోహర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ అంగన్వాడీ వర్కర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దుర్మార్గమన్నారు. 38 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేయడం అన్యాయమన్నారు. నిరవధిక సమ్మె చేస్తున్నా జీతం పెంచపోవడం ఏమిటని ప్రశ్నించారు. షోకాజ్ నోటీసులతో బెదిరించడం దారుణమన్నారు. అంగన్వాడీలకు మద్దతుగా19న అంబేద్కర్ స్టాచ్యు వద్ద నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. 20న జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షు డు శ్రీనివాస్ రెడ్డి, సీఐటీయూ జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీ బాదుల్లా పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన

కడప (ఎడ్యుకేషన్), జనవరి 18 : రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, కడప ఇన్‌చార్జ్ మాధవీరెడ్డి అన్నారు. నగరంలోని అమీర్ హాలు ఎదురుగా గౌస్‌నగర్‌లో గురువారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యా రంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించారు. అలాగే ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ జిల్లాలో అరాచకం ఎక్కువైందని, దీన్ని కట్టడి చేయాలంటే టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం రావాలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివకొండారెడ్డి, ఎన్ఆర్ఐ రహ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.



తెలుగుజాతికి వెలుగు ఎన్టీఆర్


ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వికాస్ హరిక్రిష్ణ, శివకొండారెడ్డి


నివాళులర్పిస్తున్న సి.రామచంద్రయ్య, హరిప్రసాద్


నివాళులర్పిస్తున్న టీడీపీ సీనియర్ నేతలు అమీర్‌బాబు, లక్ష్మీరెడ్డి


ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న శ్రీనివాసరెడ్డి, మాధవీరెడ్డి, గోవర్ధనరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 18 : తెలుగుజాతికి వెలుగు అన్న నంద మూరి తారక రామారావు అని, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా గురువారం ఎన్టీఆర్ సర్కిల్‌లో ఎమ్మెల్సీ రామచంద్రయ్య, కడప నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్.మాధవీరెడ్డి, రాష్ట్ర నాయకులు హరిప్రసాద్, ఎస్.గోవర్ధనరెడ్డి, సీనియర్ నా యకులు అలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరిక్రిష్ణ, నగర అధ్యక్షుడు శివకొండారెడ్డితో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ యన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు.

పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి కిలో రూ.2 పథకం, పక్కాగృహాలు, జన తా వస్త్రాలు పేదలకు అందించారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలను అన్ని రాష్ట్రాల్లో అమలు చేశారన్నారు. రాయలసీమకు తెలుగుగంగ, గాలేరు- నగరి ప్రాజెక్టులకు రూపకల్పన చేశారన్నారు. తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ ఆరాధ్యుడుగా కీర్తింపబడతారన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాధవీరెడ్డి మాట్లాడుతూ బడుగుల కోసం ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో ఆయన పలు పథ కాలను ప్రవేశపెట్టి పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయరాన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్ మాట్లాడుతూ కిలో రూ.2 బియ్యం పథకం ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. మాజీ జీపీ గురప్ప, అమీర్‌ఖాసిం, సుధాకర్ యాదవ్, శ్రీధర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొండాయపల్లెలో... కడప నగరం 6వ డివిజన్ కొండాయపల్లెలో ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, సీనియర్ నాయకులు అమీర్‌బాబు, అలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, రాష్ట్రనాయకులు హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, దుర్గాప్రసాద్, మన్మోహన్ రెడ్డి, 49వ డివిజన్ కార్పొరేటరు ఉమాదేవి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు.

అనంతరం రక్తదాన, అన్నదాన కార్యక్రమాలను వారు ప్రారంభించారు. జిల్లా అధికార ప్రతినిధి ఆ మూరి బాలదాసు, నాయకులు కొండాసుబ్బయ్య, మురికినాటి సునీత, మేకల వెంకటేశ్‌యాదవ్, భోగిరెడ్డి ఓబుల్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

నిరాశ్రయుల వసతిగృహంలో.. నిరాశ్రయుల వసతిగృహంలో బాలక్రిష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు పీరయ్య ఆధ్వర్యంలో దుస్తులు, పండ్లు, అన్నదానం చేశారు. బాలక్రిష్ణ అభిమాన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్మోహన్, ఉపాధ్యక్షుడు ఇబ్రహీం, ఖాసిం పాల్గొన్నారు.

అమీర్‌హాలు ఎదుట...కడప నగరం అమీర్‌హాలు ఎదుట పార్టీ నేత క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఇన్‌చార్జ్ ఆర్.మాధవీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమ నిర్మాత ఎన్టీఆర్: బీటెక్ రవి

పులివెందుల టౌన్, జనవరి 18: బడు గు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన సామాజిక ఉద్యమ నిర్మాత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని పులివెందుల ని యోజకవర్గ ఇన్‌చార్జి బీటెక్ రవి అన్నారు. టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ లర్పించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ తెలుగుజాతి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడిన సందర్భంలో నందమూరి చేసిన సింహగర్జన యావత్ దేశాన్నే ఉలిక్కిపడేలా చేసిందన్నారు. జోన్ ఇన్‌చార్జి ఎం.సుబ్బారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు బుగ్గయ్యచౌదరి, సెట్టెం వెంకటేశ్, మురళి, శివబాల, ఫనిరాజుగుప్త, ఎస్.సబిత, ఆదినారాయణ, శ్రీనివాసమూర్తి, అన్ని మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.

చెన్నూరులో... స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీన రు కె.విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయ చరిత్రను తిరగరాసిన మహా ఘనుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఐ.శివారెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి మల్లిఖార్జునరెడ్డి, జిల్లా మైనార్టీ నేత షబ్బీర్‌హుసేన్,పట్టణ అధ్యక్షుడు ఆకుల చలపతి, బలిజ సంఘం నేత జడా లక్ష్మీనారాయణ, టీడీపీ సీనియర్ నేతలు సుభాని. మంజూరు అహ్మద్, బాలక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.


పండ్లు, దుస్తులు పంపిణీ చేస్తున్న పీరయ్య

వేంపల్లెలో... బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విశేష కృషిచేశారని టీడీపీ మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్, కడప పార్లమెంట్ రైతు అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి తెలలిపారు.

వేంపల్లెలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల మాజీ కార్యదర్శి పా పిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆర్వీ రమేష్, వక్ఫ్‌బోర్డు మాజీడైరెక్టర్ దర్బార్, రామసుబ్బారెడ్డి, దేవస్థాన మాజీ సభ్యులు తిప్పారెడ్డి, రమణ, మైనార్టీ జిల్లా నాయకులు పూల అల్లాబక్షు, మహబూబ్ షరీఫ్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు తులసిరెడ్డి నివాళి

దవంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి, సతీమణి అలివేలు నివాళులర్పించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు.


పులివెందుల: ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న బీటెక్ రవి


చెన్నూరు: నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు


వేంపల్లెలో ఎన్టీఆర్‌కు టీడీపీ నేతల నివాళి


నివాళులర్పిస్తున్న స్వామిదాస్

'రా.. కదలిరా'ను విజయవంతం చేయండి

చెన్నూరు, జనవరి 18 :టీడీపీ ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడి సారథ్యంలో కమలాపురం నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం నిర్వహించనున్న 'రా.. కదలిరా' సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి తలారి ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు చెన్నూరు పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబులాంటి విజన్ ఉన్న నేత ఎంతో అవసరమన్నారు. కమలాపురం సభను పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుత్తా ఆధ్వర్యంలో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనరు కె.విజయభాస్కర్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లిఖార్జురెడ్డి, జిల్లా మైనార్టీ నేత షబ్బీర్‌హుసేన్‌లు పాల్గొన్నారు.

వల్లూరులో...మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో కమలాపురంలో నిర్వహించే ' రా.. కదిలి రా...' సభను విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి తరలిరావాలన్నారు.

వేంపల్లెలో... కమలాపురంలో జరగనున్న చంద్రబాబు బహిరంగ సభకు వేంపల్లె మండలం నుంచి తరలిరావాలని టీడీపీ మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్ పిలుపునిచ్చారు. వైసీపీ వైఫల్యాలను ఎండగట్టేందుకే బాబు ష్యూరిటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

'కాంగ్రెస్‌కు పూర్వవైభవం తథ్యం'

వేంపల్లె, జనవరి 18: కాంగ్రెస్ పార్టీకి రాబోవు రోజుల్లో పూర్వవైభవం తథ్యమని ఆ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. వేంపల్లెకు చెందిన వేమ నాగరాజతో పాటు పలు కుటుంబాలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారికి తులసిరెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి, సమైక్యతకు కాంగ్రెస్ విశేషంగా కృషిచేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణమాఫీ, ప్రత్యేక హోదా తదితర ముఖ్యమైన సమస్యలకు పరిష్కారమార్గం చూపుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

'అడిషనల్ ఏజీ వెంటనే రాజీనామా చేయాలి'

పులివెందుల టౌన్, జనవరి 18: అడిషనల్ ఏజీ సుధాకరరెడ్డి తన పదవికి వెంటనేరాజీనామా చేసి వైసీపీలో చేరి జగన్‌రెడ్డికి బంటుగా పనిచేయాలని పులివెందుల నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు బుగ్గయ్యచౌదరి అన్నారు. గురువారం ఆయన టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అడిషనల్ ఏజీగా సుధాకర్‌రెడ్డి లక్షలాది రూపాయల జీతం తీసుకుంటూ ప్రతిపక్ష నేతను దొరికిన దొంగ అని మాట్లాడడం అధికార దుర్వినియోగం, అబద్దాలకు పరాకాష్టగా ఉందన్నారు. ప్రభుత్వ ఖజానాను లూటీ చేసింది జగన్‌రెడ్డి మాత్రమే గాని చంద్రబాబు కాదన్నారు. హైకోర్టు జడ్జీలను బ్లాక్‌మెయిల్ చేయడానికి ప్రయత్నించిన పంచ్ ప్రభాకర్‌రెడ్డిని కాపాడుతున్నది జగన్ ప్రభుత్వమే అన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీసీసీ ఉపాధ్యక్షుడిగా ప్రసాద్ గౌడ్

కడప(కలెక్టరేట్), జనవరి 18: కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడిగా కదిరి ప్రసాద్‌ను నియమిస్తూ రాజ్య సభ మాజీ సభ్యుడు, పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి గురువారం వేంపల్లెలోని తన నివాసంలో నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కదిరి ప్రసాద్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

పోలీసుల తనిఖీల్లో నగదు పట్టివేత

వేంపల్లె, జనవరి 18: వేంపల్లె పట్టణం కడప పులివెందుల రోడ్డులో పోలీసుల తనిఖీల్లో నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. సీఐ చాంద్‌బాష ఆధ్వర్యంలో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ప్రొద్దుటూరుకు వెళ్తున్న వ్యక్తి వద్ద తనిఖీ చేయగా సుమారు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల లోపు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సుప్రీం కోర్టులో సీఐడీ వాదనలు ఆక్షేపణీయం

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 18 : సుప్రీం కోర్టులో సీఐడీ వాదనలు ఆక్షేపణయమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లేల లింగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుపై ప్రభుత్వం వ్యవహరించిన తీరు దుర్మార్గమన్నారు. చంద్రబాబు అరెస్టు విషయంపై వైసీపీ ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించలేదని సుప్రీంకోర్టులో 17ఏ సందర్భంగా జడ్జి వ్యాఖ్యానించడం వైసీపీ ప్రభుత్వ కక్షపూరిత చర్యకు నిదర్శనమన్నారు. సుప్రీం సీనియర్ న్యాయమూర్తి చంద్రబాబు అరెస్టు నిబంధనల ప్రకారం జరగలేదని, ఇది చట్టవిరుద్ధమని అనడం చూస్తే వైసీపీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అవగాహన లేకుండా ప్రతిపక్ష హోదా కలిగిన వ్యక్తిని అరెస్టు చేయడం దుర్మార్గ చర్య అన్నారు.

ఐఆర్ ప్రకటన ఎప్పుడు?: ఎస్టీయూ

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 18 : 12వ పీఆర్సీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి ఎప్పుడు ప్రకటిస్తుందని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఇలియాస్ బాషా ప్రశ్నించారు. గురువారం కడప నగరం ఎస్టీయూ భవన్‌లో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ పీఆర్సీ కమిటీని నియమించి ఆరు నెలలు దాటినా ఇంత వరకు కార్యకలాపాలు మొదలుపెట్టలేదని, పీఆర్సీ కమిషన్‌కు సిబ్బందిని నియమించలేదని పేర్కొన్నారు.

'ఆహార పదార్థాల కల్తీని గుర్తించాలి'

లింగాల, జనవరి 18: ఆహార పదార్థాలలో జరిగే కల్తీని గుర్తించాలని పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్ పేర్కొన్నారు. మండలంలోని ఇప్పట్ల గ్రామంలో కళాశాల నాల్గవ సంవత్సరం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు రెండవ రోజు ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అధికారి నజ్మా, అధ్యాపకులు డాక్టర్ జయమ్మ, కుమారి పావనదీప్తి, డాక్టర్ రాజశేఖర్, ఎన్.వి.సుబ్బారెడ్డి, నాల్గవ సంవత్సర ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



కమలాపురం సభకు భారీగా జనసమీకరణ

ఎర్రగుంట్ల, జనవరి 18: కమలాపురంలో శుక్రవారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యే సభకు భారీ జనసమీకరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి సి.భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజవర్గంలోని ఆరు మండలాల నుంచి వచ్చే ప్రజలకు ఎర్రగుంట్ల కేంద్రంగా రిలయన్స్ బంకు పక్కన పదివేల మందికిపైబడి భోజనాల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. టీడీపీ నేత సీఎం సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో పోట్లదుర్తిలో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. వాహనాలన్నీ ఇక్కడి నుంచే వెళ్లే విధంగా ప్లాన్ చేస్తున్నారు. సుమారు పదివేలమందికి భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం ఆయన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. సుమారు 1500 మోటారు సైకిళ్లతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు 50 బస్సులు, వందలాది జీపులు, సుమోలు, ఇతర వాహనాలు పోట్లదుర్తి నుంచి వెళ్లే మహిళలకు భారీగా ట్రాక్టర్లు కూడా సిద్ధం చేశారు. ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో సభకు వచ్చే వారికి కూడా ఎర్రగుంట్ల కడప రోడ్డులోని జువారీ రైల్వే బ్రిడ్జి సమీపంలో భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 25వేల మందికి పైబడి వేలాది వాహనాల్లో తరలిస్తున్నారు.

రా.. కదలిరా.. సభను విజయవంతం చేయాలి

బద్వేలు టౌన్, జనవరి 18: రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు అండగా నిలిచి రా.. కదలిరా.. సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితీష్‌కుమార్ రెడ్డిలు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ శుక్రవారం కమలాపురంలో నిర్వహించ తలపెట్టిన రా..కదలిరా చంద్రబాబు బహిరంగసభకు ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు కోరారు. బద్వేలు నియోజకవర్గం నుంచి సుమారు 400కు పైగా వాహనాలు, 20వేల మంది టీడీపీ కార్యకర్తలు తరలివెళుతున్నట్లు వారు తెలిపారు.

సభకు తరలివెళ్లేందుకు భారీగా ఏర్పాట్లు

జమ్మలమడుగు, జనవరి 18: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు రా... కదలిరా బహిరంగ సభ శుక్రవారం కమలాపురంలో జరుగనుందని.. ఈ సభకు జమ్మలమడుగు నియోజకవర్గంనుంచి టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలి రావాలని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, పార్టీ పరిశీలకుడు రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం జమ్మలమడుగు టీడీపీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జమ్మలమడుగు ప్రాంతం నుంచి సుమారు 400లకు పైగా వాహనాలకు తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు.

కమలాపురం సభకు స్వచ్ఛందంగా తరలిరావాలి

మైదుకూరు, జనవరి 18: కమలాపురంలో శుక్రవారం నిర్వహించనున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రా.. కదలిరా సభకు విజయవంతం చేసేందుకు వేలాది మంది స్వచ్ఛందగా తరలిరావాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈమేరకు పరిశీలకులుగా వచ్చిన నాగేశ్వరచౌదరి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మైదుకూరు నియోజకవర్గం నుంచి దాదాపు 12వేల మంది కార్యకర్తలు తరలివచ్చి రాష్ట్రంలో సైకో పాలనకు తెరదించాలని పిలుపునిచ్చారు.

బాబుతోనే భవిష్యత్తు గ్యారంటీ



బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నేతలు

అట్లూరు, జనవరి 18: అట్లూరు పంచాయతీ చింతువాండ్లపల్లెలో గురువారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మండల టీడీపీ అధ్యక్షుడు పి.మల్లిఖార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మహాశక్తి పథకాలు గురించి వివరిస్తూ ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు నిర్వహించే రా కదలిరా.. సభకు తరలిరావడానికి జన సమీకరణ పోగు చేశారు. టీడీపీ నేతలు గడ్డం రామక్రిష్ణారెడ్డి, వెంకటశివుడు యాదవ్, మహేశ్వర్‌రెడ్డి, చిన్నపరెడ్డి, జయక్రిష్ణారెడ్డి, శివయ్యస్వామి, అల్లం వెంకటసుబ్బయ్య, బి.విష్ణువర్ధన్‌రెడ్డి, టి.గంగిరెడ్డి, బి.నరసింహారెడ్డి, బి.నర్సారెడ్డి, రామచంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, మస్తాన్, సంజీవయ్య, పరమేశ్వరయాదవ్, మల్లిఖార్జున, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్






ప్రొద్దుటూరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న వరదరాజులరెడ్డి, పాత బస్టాండు వద్ద గల అన్నా క్యాంటిన్‌లోని టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న సీఎం సురేష్, ముక్తియార్ తదితరులు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి తన స్వగృహంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం, గవిని సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మౌనికా హరితారెడ్డిలు

ప్రొద్దుటూరు, జనవరి 18: తెలుగుజాతి మరిచిపోలేని మహానేత నందమూరి తారకరామారావు అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, సీఎం సురేష్ నాయుడు, మల్లెల లింగారెడ్డి లు కొనియాడారు. గురువారం ప్రొద్దుటూరులో టీడీపీ నేతలు వేర్వేరుగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిం చారు. పొట్టిపాడురోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహానికి వరదరాజులరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నంద్యాల కొండారెడ్డి మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

- పాత బస్టాండు వద్ద గల అన్నా క్యాంటిన్‌లోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ నేత సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటా నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. టీడీపీ నేతలు వీఎస్ ముక్తియార్, ప్రభాకర్‌రెడ్డి, బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, ఈవీ సుధాకర్‌రెడ్డి, నల్లబోతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి సాయి కుటీర్ రోడ్డులోని తన స్వగృహంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. టీడీపీ నేత లు మల్లెల లక్ష్మీప్రసన్న, గుర్రప్ప, ఏసుదాసు, సానా భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.
- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి సతీమణి మౌనికారెడ్డి గవిని సర్కిల్లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రవీణ్‌రెడ్డి సోదరి హరితారెడ్డి, మాజీ కౌన్సిలర్ తిరుపతమ్మ, కాకి చంద్ర, టీడీపీ నేతలు విశ్వనాథరెడ్డి, మేరువ మూర్తి పాల్గొన్నారు.

జమ్మలమడుగు : టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాత అని టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి అన్నారు. గురువారం ఉదయం 10 గంటలకు జమ్మలమడుగు నియోజకవర్గ కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఎన్టీరామారావు వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు శివనాథరెడ్డి, నారాయణరెడ్డి, ఆ పార్టీ పరిశీలకుడు రామకృష్ణ, స్థానిక నేతలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఎర్రగుంట్ల : దివంగత నేత నందమూరి తారక రామారావు యుగపురుషుడని, తెలుగుజాతి కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్పనేత అని టీడీపీ నేత సీఎం సురేష్‌నాయుడు పేర్కొన్నారు. గురువారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పోట్లదుర్తిలోని ఎన్టీఆర్ కాలనీలో గల కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ అమర్‌రహే అంటూ పెద్ద ఎత్తున సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో నినాదాలు చేశారు. తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, సర్పంచ్ జి.నరసింహులు, ఎంపీటీసీ పడిగపాటి శివప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భూపేశ్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు



బద్వేలు టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్‌కుమార్‌రెడ్డి

బద్వేలు / బద్వేలు టౌన్: పేద ప్రజల అభ్యున్నతి.. బడుగు, బలహీనవర్గాల అభివృద్దే లక్ష్యంగా నందమూరి తారకరామారావు కృషి చేశాడని అందుకే తెలుగు జాతి గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటారని టీడీపీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితీష్‌కుమార్ రెడ్డి, పార్ధసారధి, శివయ్యస్వామి, రవికుమార్‌రెడ్డి, వెంగల్‌రెడ్డి, మిత్తికాయల రమణ, నరసింహారెడ్డి, బెనర్జీ, సుధాకర్‌రెడ్డి, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

- పట్టణంలోని నెల్లూరు రోడ్డు జాతీయ రహదారిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నేతలు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నియోజకవర్గ పరిశీలకుడు కె.ప్రభాకర్, యువనేత రితీష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం చాటిన మహోన్నతుడు తారకరామారావు అని కొనియాడారు.

మైదుకూరు: టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని స్థానిక టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నేత మురళీధర్, నాగేశ్వరచౌదరి, నరసింహులు యాదవ్‌లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు దనపాల జగన్, కటారి కృష్ణ, పాశం మారుతి, కొండా భాస్కర్‌రెడ్డి, పసల సుందరం పాల్గొన్నారు.

పోరుమామిళ్ల: పోరుమామిళ్లలోని టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టీడీపీ నాయకులు ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజవకర్గ ఇన్‌చార్జ్ బొజ్జ రోశన్న, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు నగరి భైరవ ప్రసాద్, సర్పంచ్ యనమల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం : ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గురువారం కొండాపురం టీడీపీ కార్యాలయంలో జమ్మలమడుగు టీడీపీ ఇన్‌ఛార్జ్ భూపేశ్‌రెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జంభాపురం రమణారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు గండ్లూరు నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాశినాయన: ఎన్టీఆర్ చిరస్మరణీయుడని బద్వేల్ టీడీపీ ఇన్‌చార్జి బొజ్జా రోశన్న పేర్కొన్నారు. గురువారం మండల టీడీపీ అధ్యక్షుడు ఎం.రాజారెడ్డి, కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు బంగారు గుర్విరెడ్డిల ఆధ్వర్యంలో దివంగతనేత మాజీ ముఖ్యమంతి ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాలులర్పించారు.

10 కుటుంబాలు టీడీపీలో చేరిక

జమ్మలమడుగు, జనవరి 18: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని నీళ్ల ట్యాంకు వీధిలో గురువారం ఉదయం ఐ టీడీపీ దువ్వూరు మురళి ఆధ్వర్యంలో పది కుటుంబాలవారు టీడీపీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. వీరిని టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భూపేశ్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీలో చేరిన ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేసి రానున్న ఎన్నికల్లో జమ్మలమడుగులో టీడీపీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, పార్టీ పరిశీలకులు రామకృష్ణ, రమణారెడ్డి, రాయల్‌కిరణ్, సంతోష్ పాల్గొన్నారు.

'రాచమల్లు ప్రమేయంతో పోలీసుల తనిఖీలు'

ప్రొద్దుటూరు, జనవరి 18: ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ప్రమేయంతోనే ప్రొద్దుటూరులో పోలీసులు తనిఖీల పేరుతో నగదు పట్టుకుంటూ సామాన్యులను, రైతులను, వ్యాపారులను ఇబ్బంది పెడుతున్నారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు లరెడ్డి ఆరోపించారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ ఇంకా ఎన్నికల కోడ్ విధించలేదని.. కానీ ఎక్కడా లేని విధంగా ప్రొద్దుటూరులో పోలీసులు తనిఖీల పేరుతో నగదు పట్టుకోవడం వెనుక ఎమ్మెల్యే ప్రమేయం ఉందని ఆరోపించారు.

రామాలయ నిర్మాణానికి చేయూత

రాజుపాలెం, జనవరి 18 : మండల పరిధిలోని పొట్టి పాడు గ్రామంలో రామాలయ నిర్మాణానికి టీడీపీ నాయకులు మెట్టుపల్లి ప్రభాకర్‌రెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని గురువారం కమిటీ మెంబర్లకు అందించారు. గ్రామ ప్రజలు అడిగిన వెంటనే గుడి నిర్మాణానికి ప్రభాకర్‌రెడ్డి కుటుంబం సహకరించి నందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ విజయం తథ్యం

బద్వేలు, జనవరి 18 : కేంద్ర, రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యమని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే కమలమ్మ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభు త్వం అన్ని రంగాలలో విఫలమైందని, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆమె మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షురా లిగా షర్మిలను నియమించడంతో ఏపీలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమన్నారు.

టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా వైఎస్ జబీవుల్లా

ప్రొద్దుటూరు, జనవరి 18: ప్రొద్దుటూరు టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా టీడీపీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ జబీవుల్లాను నియమించారు. ఆమేరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు.

షోకాజ్ నోటీసులకు అంగన్‌వాడీల సంజాయిషీ

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 18 : అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీలసుకు గురువారం ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్లు సీడీపీఓ హైమావతికి సంజాయిషీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరా యుడు, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ పట్టణ కార్యదర్శి విజయ, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు గీత మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని నవంబర్‌లోనే ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చామని, దీనిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. విధిలేని పరిస్థితిలోనే డిసెంబర్ 11 నుంచి సమ్మెలోకి వెళ్లామని తెలిపారు.యూనియన్ నాయ కులు విజయచంద్రిక, శివనారాయణమ్మ, గౌసియా, సుభాషిణి, గంగాదేవి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించే వరకు సమ్మెలోనే...

జమ్మలమడుగు, జనవరి 18: జమ్మలమడుగులో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఐసీడీఎస్ కార్యాలయం వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. 38 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో అంగన్వాడీలు తగ్గేదే లేదంటూ కార్యాలయం ఎదురుగా నిరసన తెలిపి అనంతరం షోకాజ్ నోటీసులకు సంబంధించి వివరణ ఇచ్చుకునేందుకు అంగన్వాడీలు క్యూ కట్టారు. తమ సమస్య పరిష్కారం అయ్యేదాకా తాము సమ్మెలోనే ఉంటామని వారు తెలిపారు. అంగన్వాడీ అసోసియేషన్ నాయకులు భాగ్యమ్మ, నరసమ్మ, లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.



మైదుకూరులో సీఐకి ఫిర్యాదు చేస్తున్న అంగన్వాడీలు

ఎమ్మెల్యే ఆచూకీ చూపించాలంటూ సీఐకి ఫిర్యాదు

మైదుకూరు, జనవరి 18: తమ సమస్యలు పరిష్కరించాలంటూ గత 38 రోజులుగా సమ్మె చేస్తుంటే కనీసం ఒక్కసారి కూడా తమ వద్దకు రాక పోవడంతో తామంతా కలసి ఆయన కార్యాలయానికి వెళ్లినా శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి కనిపించలేదని.. కనుక ఆయన ఆచూకీ తెలియచేయాలంటూ అర్బన్ సీఐ ఏపీ మస్తాన్‌కు గురువారం అంగన్వాడీలు ఫిర్యాదు చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న సమ్మె గురువారం నాటికి 38వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మైదుకూరులో ఎంపీడీవో కార్యాలయం వద్ద అంగన్వాడీల కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకొని సీఐకి ఫిర్యాదు చేశారు. కార్మిక సంఘాల నాయకులు శివకుమార్, ఏపీ శివరాం, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.